

విరాళాల వివరాలు ఇవ్వండి..

ద్రాక్షారామ ఈవోను ప్రశ్నించిన వైసీపీ నాయకులు, భక్తులు - 7లో

మోసం చేయడానికే జగన్ 'సిద్ధం'





తునిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు హాజరైన జనం... షర్మిలకు గజమాలతో స్వాగతం

- రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం
- జగన్ అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారు
- తునిలో వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల - 7లో

ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం

రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల - 7లో

మా ఊళ్లో ససేమిరా..

- జగనన్న ఇళ్ల స్థలాలపై రభస
- తమ గ్రామంలో ఇతరులకు నో అంటున్న పెద్దలు
- రిజిస్ట్రేషన్లకు ఆటంకంగా నిలిచిన వైనం
- తహశీల్దార్ కార్యాలయానికి లబ్ధిదారుల వినతులు
- ఏమీ చెప్పలేక సచివాలయ సిబ్బంది మూగనోము



తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సర్పంచ్ చిక్కం జంగమయ్య, లబ్ధిదారులు

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 9: వేల సంఖ్యలో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చాం. పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు భూమిపై సర్వ హక్కులు కల్పిస్తాం. స్వయంగా ఇళ్ళు నిర్మించి ఇస్తాం.. ఇలా జగన్ ప్రభుత్వం గతంలో పేదలను ఊరించింది. లబ్ధిదారులు ఎంతో ఆశ పడ్డారు. అయితే ఇళ్ల నిర్మాణ విషయంలో పదేపదే మాట మార్చిన ప్రభుత్వం ఇప్పటికీ జగనన్న లేఅవుట్లను ఖాళీగానే ఉంచింది. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడిన వేళ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. అసలు రగడ ఇప్పుడే మొదలయ్యింది. తమ గ్రామాల్లో ఇతర గ్రామాల వారికి కేటాయించిన పట్టాల రిజిస్ట్రేషన్లకు ఆ గ్రామాల వారు ఆటంకం కల్గిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు అధికారులను ఆశ్రయించి తమ పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు. మండలంలో 2,191 మందికి జగనన్న లేఅవుట్లలో ఇళ్ల స్థల పట్టాలిచ్చారు. భూమి లభ్యతను అనుసరించి వేర్వేరు గ్రామాల వారికి పక్క గ్రామాల్లో పట్టాలిచ్చారు. అప్పుడు ఇతర గ్రామాల వారికి కేటాయింపుపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదు. తీరా రిజిస్ట్రేషన్ల దశలో ఇతర గ్రామస్తులను తమ గ్రామంలో అనుమతించేది లేదని తెగేసి చెబుతున్నారు. ఈ కారణంగా వందల సంఖ్యలో పట్టాల రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. ఉదాహరణకు సన్నవిల్లిలో 34 మంది లబ్ధిదారులకు భీమనపల్లిలో 13, పెదగాడవిల్లిలో 10, గొల్లవిల్లిలో 11 పట్టాలు కేటాయించారు. వీరికి ఆయా గ్రామాల సచివాలయాల్లో పట్టాల రిజిస్ట్రేషన్ చేయాల్సివుంది. తమ గ్రామంలో ఇతరులకు స్థలాలేంటని మూడు గ్రామాల్లోనూ వ్యతిరేకించడంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. దీంతో సన్నవిల్లి లబ్ధిదారులు తహశీల్దార్ కార్యాలయంలో తమకు న్యాయం చేయాలంటూ వినతిపత్రం సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ పరిస్థితి ఉంది. గొల్లవిల్లి వాసులకు కిత్తనచెరువులో, మరికొందరికి ఎస్.కొత్తపల్లిలో ఇలా ఎక్కడ ఖాళీలుంటే అక్కడ ఇతర గ్రామాల వారికి స్థలాల కేటాయింపు జరిగింది. సచివాలయ సిబ్బంది అసలు విషయం బయటకు చెప్పలేక మౌనం వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, అధికార పార్టీ పెద్దల ఆదేశాలతోనే రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



రిజిస్ట్రేషన్ చేయమంటే ఎలా?

రీసర్వే నెం.143-1ఏలో 66వ ప్లాటు కేటాయిస్తూ పట్టా ఇచ్చారు. ఇది పెదగాడవిల్లిలో ఉంది. పట్టా రిజిస్ట్రేషన్‌కు వెళ్తే చేయలేదు. కారణం స్పష్టంగా చెప్పడం లేదు. పట్టా పంపిణీ చేశారుగాని ఇప్పటివరకు భూమి చూపించలేదు.

- బద్రి వెంకటలక్ష్మి, లబ్ధిదారు, సన్నవిల్లి



సన్నవిల్లిలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలు

అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు?

సొంత గ్రామంలో ఇతరులకు స్థలాలివ్వడం ఇష్టం లేకపోతే అప్పుడే అభ్యంతరం చెప్పాలి. పట్టాలిచ్చి ఏళ్లు గతించాక రిజిస్ట్రేషన్ల సమయంలో అడ్డుకోవడంలో ఆంతర్యమేమిటి. దీనికి ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపించాలి.

- చిక్కం జంగమయ్య, సర్పంచ్, సన్నవిల్లి

కేశవరం వేదికగా పోటీచేసి సత్తా తేల్చుకుందాం?

ఎమ్మెల్యే వేగుళ్లకు ఎమ్మెల్సీ తోట సవాల్

మండపేట, ఫిబ్రవరి9 : 'మండపేట మండలం కేశవరం గ్రామంలో ఎన్నికలతో సంబంధం లేకుండా ముందస్తుగా కేశవరం గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇద్దరం ముఖాముఖి బరిలో నిలబడదాం.. అంటూ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే వేగుళ్లకు సవాల్ విసిరారు. అక్కడ తోట ఎక్కువ అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చేసిన ఆరోపణల నేపథ్యంలో తాను అక్కడే గ్రామం యూనిట్‌గా చేసుకుని పోటికి సిద్ధమంటూ తోట చాలెంజ్ చేశారు. దీన్ని స్వీకరించేందుకు వేగుళ్ల జోగేశ్వరరావు సిద్ధమా? అంటూ తోట ప్రశ్నించారు. కేశవరం ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల విజయం సాధిస్తే తాను వైసీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నుంచి తప్పుకుంటానని తోట స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ప్రకటిస్తారని తోట చెప్పారు. అలాగే ఎమ్మెల్యే వేగుళ్ల ఓటమి చెందితే పోటీ నుంచి తప్పుకోవడానికి సిద్ధమా? ఇదే విషయాన్ని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుతో చెప్పించగలరా? అంటూ తోట ప్రశ్నించారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాటల గారడీ చేయకుండా సూటిగా సమాధానం చెప్పాలని తోట డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపీపీ వాసు, పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు జిన్నూరి సాయిబాబా, పి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.





గోదావరి నదీ గర్భంలో బొండు మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న దృశ్యం.. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి వద్ద బారులుతీరిన బొండు మట్టి లారీలు

ఎడాపెడా తవ్వేస్తూ..

- నదీగర్భంలో బొండుమట్టి అక్రమ తవ్వకాలు
- ఆగని ఇసుకాసురుల దందా
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9: నదీగర్భంలో బొండు మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం చేతులు ఎత్తేయడంతో ఇసుకాసురుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఈ అక్రమ దందా ద్వారా కొందరు కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇసుక తవ్వకాలపై అనుమతులు పొందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్న కొందరు అక్రమార్కులు గోదావరి నదీపాయల్లో పెట్రేగిపోతున్నారు. బొండుమట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ ఎక్స్‌కవేటర్, లారీల సాయంతో బొండు మట్టి తరలిపోతోంది. 5 యూనిట్ల లారీ రూ.10 వేలకు పైగా అమ్ముతున్నారు. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం కాసులకు కక్కుర్తిపడి నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు ఊబలంక సమీపంలోని నదీ గర్భంలో గత కొన్ని నెలల నుంచి బొండుమట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి, లొల్ల, ఉచ్చిలి తదితర ప్రాంతాల్లోని పంట పొలాలను బొండు మట్టితో మెరక చేసి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. బొండు మట్టితవ్వకాలు జరిపాలంటే మైనింగ్, హెడ్‌వర్క్స్, రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమార్కులు భారీ లారీలతో కోట్లాది రూపాయల మట్టిని తరలిస్తూ ప్రైవేట్ స్థలాలను పూడుస్తున్నారు. ఈ అక్రమ దందాలో కోట్లాది రూపాయలు చేతులు మారుతుండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగిపోతోంది. ఇటు గ్రామాల్లో బొండు మట్టిని రవాణా చేస్తున్న లారీలతో రోడ్లు ఛిద్రమవుతుండగా స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు చూడకపోవడంతో విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి పెట్టాల్సి ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న అడ్మిన్ ఎస్పీ ఎస్ ఖాదర్‌బాషా .. చిత్రంలో జేసీ నుపూర్‌అజయ్

ప్రమాదాలు పొంచి ఉన్నప్రాంతాలపై ఫోకస్ పెట్టాలి!

- జేసీ నుపూర్‌అజయ్

అమలాపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పొంచి ఉన్న ప్రాంతాలపై లైన్ డిపార్టుమెంట్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టి నివారణా చర్యలు చేపట్టాలని జేసీ ఎస్.నుపూర్‌అజయ్ ఆదేశించారు. ప్రయాణికుల నిండు ప్రాణాలకు రక్షణ కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న బ్లాక్ స్పాట్ జంక్షన్లను గుర్తించి ఇంజనీర్ల సహకారంతో నివారణా చర్యలు తీసుకోవడంతోపాటు రోడ్డు మార్జిన్లను బలోపేతం చేయడం, హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు వంటివి చేపట్టాలన్నారు. అవసరమైనచోట్ల వైద్య ఆరోగ్యశాఖ ట్రామా కేర్ సెంటర్లను, రావులపాలెం తరహాలో పాఠశాలల్లో రహదారి భద్రతా క్లబ్‌లు ఏర్పాటుచేయాలన్నారు. జొన్నాడ-రావులపాలెం బ్రిడ్జి దిగువన వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మోటారు వాహనాల సవరణ చట్టం-2019 ప్రకారం కొత్తగా వచ్చిన నిబంధనలను అడ్మిన్ ఎస్పీ ఎస్.ఖాదర్ బాషా తెలిపారు. ఆర్‌అండ్‌బీ ఎస్ఈ బి.రాము, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.చంటిబాబు, జిల్లారవాణా అధికారి డి.అశోక్‌ప్రతాప్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు పాల్గొన్నారు.

ఈనెల 20లోపు ఓటర్ల చేర్పులు, మార్పులు

అమలాపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితాలోని లోపాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే ఈనెల 20లోపు చేర్పులు, మార్పులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ హిమాన్షుశుక్లా పేర్కొన్నారు. మార్చి 5న నివేదికను రూపొందిస్తామన్నారు. మృతి చెందిన ఓటర్ల విషయంలో తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పిస్తే నోటీసు అందించి ఓటు తొలగించడం జరుగుతుందన్నారు. ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా రూపకల్పనకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, పార్టీల ప్రతినిధులు దూరి రాజేష్, సంసాని బులినాని, అల్లాడి స్వామినాయుడు, కారెం వెంకటేశ్వరరావు, పి.పవన్‌సురేష్ పాల్గొన్నారు.

చిన్నారుల జీవిత నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యం



కొంకాపల్లిలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న జేసీ

- జేసీ నుపూర్‌అజయ్

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9: చిన్నారుల్లో రక్తహీనతను తగ్గించడంతోపాటు యుక్త వయస్కుల జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నిర్వహిస్తోందని జేసీ ఎస్.నుపూర్‌అజయ్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని కొంకాపల్లి జవహర్‌లాల్ నెహ్రూ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా ముందుకు సాగాలని సూచించారు. చేతుల పరిశుభ్రతను వివరించారు. రక్తహీనత, పోషకాహార లోపాలను సరిదిద్దడం ద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర ఆధ్వర్యంలో విద్యార్థులకు జేసీ నుపూర్‌అజయ్ ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యానాగేంద్రమణి, కౌన్సిలర్లు తిక్కా సత్యలక్ష్మి, చిక్కాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, వైద్యాధికారి మనోహర్, కోఆర్డినేటర్ జాన్‌లెవీ, డీఈవో ఎం.కమలకుమారి, హెచ్‌ఎం కాశి ఘనసత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్





వజ్ర వాహనం పనిచేసే విధానాన్ని వివరిస్తున్న ఆర్‌ఏఎఫ్ సిబ్బంది.. అత్యాధునిక ఆయుధాన్ని విద్యార్థులకు చూపిస్తున్న ఆర్‌ఏఎఫ్ సిబ్బంది

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9: ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణతోపాటు ఉద్యమాల నేపథ్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ అత్యంత కీలకంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లాకు వచ్చిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వాహనాలు, అత్యాధునిక పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శుక్రవారం అమలాపురంలో ఎస్పీ ఎస్.శ్రీధర్ ప్రారంభించారు. స్థానిక సర్‌సీవీ రామన్ పాఠశాల విద్యార్థులు అత్యధికంగా పాల్గొన్నారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పరిధిలోని వజ్ర వెహికల్‌లో అత్యాధునిక పరికరాల గురించి రక్షణ ఏర్పాట్ల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణ కోసం తీసుకునే చర్యల గురించి ప్రదర్శన రూపంలో చూపించారు. ఆర్‌ఏఎఫ్ పరిధిలో ఉన్న అత్యాధునిక ఆయుధ సామగ్రితోపాటు ఉద్యమాల నేపథ్యంలో వినియోగించే వివిధ రకాల గ్యాస్ పరికరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఖాదర్‌బాషా, వివిధ శాఖల పోలీసు అధికారులు, స్కూలు డైరెక్టర్ రవణం వేణు, ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్, కె.పెద్దిరాజులు పాల్గొన్నారు.





వానపల్లి పళ్లాలమ్మ తల్లి ముఖద్వారం.. ఆలయంలో జరుగుతున్న ముఖమండపం, గాలి గోపురం నిర్మాణ పనుల దృశ్యాలు

ఆలయ నిర్మాణంలో చేతివాటం!

- వానపల్లి పల్లాలమ్మ ఆలయ అభివృద్ధి పేరిట లక్షల్లో విరాళాల సేకరణ
- చిరుద్యోగి నుంచి ఉన్నతోద్యోగి వరకూ పంచుకున్నారని ఆరోపణలు
- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న భక్తులు.. విచారణ చేయాలని డిమాండ్

కొత్తపేట, ఫిబ్రవరి 9: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామదేవత శ్రీ పళ్లాలమ్మ అమ్మవారికి భక్తుల నుంచి వచ్చిన లక్షల రహస్య విరాళాలు కొందరు సిబ్బంది దారిమళ్లించి శఠగోపం పెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిరుద్యోగి నుంచి ఉన్నతోద్యోగి వరకూ ఈ వాటాల పంపకాల్లో హస్తం ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రసిద్ధి చెందిన వానపల్లి పల్లాలమ్మ తల్లి అమ్మవారు ఆ ఊరి గ్రామదేవతగానే కాకుండా ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరొంది. నిత్యం అమ్మవారిని భక్తులు దర్శించుకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకుంటారు. నగదు రూపంలోనే కాకుండా వెండి, బంగారు వస్తువులు అమ్మవారికి విరాళాలు ఇస్తుంటారు. అయితే ఈ ఆలయం పురాతనమైనదికావడంతో అభివృద్ధి చేయాలని గ్రామస్తుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధి చొరవతో అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ నేపథ్యంలో 2023లో సీజీఎఫ్ సర్వశ్రేయే నిధి కింద మొదటి విడతగా రూ.80 లక్షలు మంజూరయ్యాయి. దీనికి పబ్లిక్ కాంట్రిబ్యూషన్ కింద 33 శాతం నిధులు చెల్లించాల్సి ఉండగా పలువురి విరాళాలతో 10 శాతం కాంట్రిబ్యూషన్ కింద రూ.8 లక్షలు చెల్లించారు. దీంతో ఆలయ ముఖమండపం, గాలిగోపుర నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండగా, మరిన్ని సదుపాయాల కల్పనకు రెండవ విడతగా 2024 జనవరిలో మరో రూ.85 లక్షలు మంజూరయ్యాయి. ఆలయ అభివృద్ధి పేరిట ఇలా పనులు జరుగుతున్న నేపథ్యంలో భక్తుల నుంచి గుప్త విరాళాలు సేకరించాలనే లక్ష్యంతో అదే దేవస్థానంలో పనిచేస్తున్న ఓ చిరుద్యోగి ఒక అకౌంట్ వివరాలతో ఫోన్‌పే ద్వారా విరాళాలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఆనోట ఈ నోటా గ్రామస్తులకు తెలియడంతో అనేక ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ చిరుద్యోగి 2023 ఏప్రిల్ నుంచి అక్టోబరు 30 నాటికి రూ.34,15,281 వసూలు చేసినట్టు సమాచారం. ఆ మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించకుండా ఆ శాఖలోని చిరుద్యోగి నుంచి ఉన్నతోద్యోగి వరకూ వాటాలు పంచుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విచారణ చేపడతాం : బి.వెంకటేశ్వరరావు, ఈవో

వానపల్లి పళ్లాలమ్మ ఆలయం అభివృద్ధి, నిర్మాణ పనులు సీజేఎఫ్ నిధులతో జరుగుతోందని, విరాళాలు సేకరించి దుర్వినియోగం అయ్యాయనే ఫిర్యాదులు ఇప్పటివరకూ భక్తుల నుంచి రాలేదని, అయినప్పటికీ దీనిపై విచారణ చేస్తానని తెలిపారు.



విరాళాలు సేకరించారనే ఆరోపణలున్న చిరుద్యోగి బ్యాంక్ ఖాతా వివరాలు

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా : పాలకమండలి ఛైర్మన్ కామిశెట్టి

భక్తుల నుంచి విరాళాలు సేకరించారని గ్రామంలో వదంతులు వస్తున్న నేపథ్యంలో దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి విచారణ చేయిస్తానని పాలకమండలి ఛైర్మన్ కామిశెట్టి అమ్మన్ననాయుడు తెలిపారు.





కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యంలో సముద్ర స్నానాలు, తీర్థం సందడి

బ్రహ్మసమేధ్యం.. భక్త జనసంద్రం

వైభవంగా చొల్లంగి తీర్థం - 7లో

చొల్లంగి తీర్థానికి

పోటెత్తిన భక్తజనం

సంగమేశ్వరస్వామికి పూజలు

ఆకట్టుకున్న కోల సంబరం





పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

కరప, ఫిబ్రవరి 9: పురాణ ప్రాశస్త్యం కలిగిన చొల్లంగి అమావాస్య తీర్థానికి భక్తులు పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు కరపమండలం ఉప్పలంక శివారు మొండి గ్రామం విచ్చేసి సముద్ర తీరాన కొలువుదీరిన బాలాత్రిపురసుందరి సమేత సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి సముద్ర స్నానాలాచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చొల్లంగిలోని రాజరాజేశ్వరిదేవి సమేత సోమేశ్వరస్వామి, కాలభైరవస్వామి, సీతారామాంజనేయ స్వామివార్లను కూడా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కరప, తాళ్లరేవు, కాజులూరు తదితర మండలాల నుంచి వీరభద్రుని ప్రభలు, గరగలను భారీ ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అలాగే అప్పన్నెద్దులను కోల సంబరం పాటలు, నృత్యాలతో తోలుకువచ్చి సముద్ర స్నానాలు చేయించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, దేవదాయశాఖ సిబ్బంది స్నానఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను, వైద్యసేవల కోసం శిబిరాన్ని, తాగునీటి వసతి, అన్నదానం ఏర్పాటు చేశారు. కాకినాడ రూరల్ సీఐ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరప, పెదపూడి, ఇంద్రపాలెం, గొల్లపాలెం, కాకినాడ పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీతో యానాం జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రాకపోకలను మళ్లించారు. జడ్పీ సీఈవో ఎ.శ్రీరామచంద్రమూర్తి, దేవదాయశాఖ డీసీ ఎం.విజయరాజు, ఎంపీడీవో కొంకి అప్పారావు, ఎంఎస్ఎన్ చారిటీస్ ఏసీ పి.బాబూరావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు, సర్పంచ్ బొమ్మిడి నయోమి సతీష్, కార్యదర్శి ఎస్‌కే నాగేంద్రకుమార్, ఎంపీటీసీ కాలాడి కామేశ్వరరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

బ్రహ్మసమేధ్యం..భక్త జనసంద్రం



స్వామి దర్శనానికి క్యూలో నిల్చున్న జనం

కాట్రేనికోన, ఫిబ్రవరి 9: చొల్లంగి తీర్థానికి అధిక సంఖ్యలో భక్తులు గురువారం రాత్రికే బ్రహ్మసమేధ్యం చేరుకున్నారు. రాత్రి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సంతాన ప్రాప్తి కోసం మహిళలు ఆలయ ఆవరణలో నిద్రించారు. వేకువజామున భక్తులు సముద్రంలో స్నానాలాచరించారు. బ్రహ్మేశ్వరస్వామి, కాలభైరవుడు, వినాయకుడు, కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. పల్లం శ్రీకాల భైరవస్వామి అన్నసమారాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. నవభారత్ గ్రామీణాభివృద్ధి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, వైసీపీ అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, పల్లం సర్పంచ్ మల్లాడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై అధికారుల బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న విశ్వనాథరాజు

అన్నవరం, ఫిబ్రవరి 9: రీజనల్ జాయింట్ కమిషనర్ కేడర్ కలిగిన అన్నవరం దేవస్థానంలో ప్రస్తుతం అడిషనల్ కమిషనర్ రామచంద్రమోహన్ ఈవో బాధ్యతలు నిర్వహిస్తుండగా తాజాగా అన్నవరం దేవస్థానానికి డిప్యూటీ ఈవోగా డిప్యూటీ కమిషనర్ కేడర్ అధికారి ఎస్.చంద్రశేఖర్‌ను దేవదాయ శాఖ కమిషనర్ నియమించారు. తక్షణమే విధుల్లో జాయిన్ కావాలని ఆదేశించడంతో ఆయన హుటాహుటిన గురువారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇక సహాయ కమిషనర్‌గా తలుపులమ్మ లోవ ఈవో పి. విశ్వనాథరాజును నియమించడంతో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నవరం దేవస్థానంలో పూర్తిస్థాయి సహాయ కమిషనర్‌గా, లోవ దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా విశ్వనాథరాజు బాధ్యతలు నిర్వహించనున్నారు. ముందుగా స్వామిని దర్శించుకుని ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా దేవస్థానం ఉద్యోగులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

డబ్బు ఆశ చూపి వ్యభిచార రొంపిలోకి..

బాలికపై లైంగిక దాడి.. ఇద్దరు వీఆర్వోలపై పోక్సో కేసు

మరో ముగ్గురిపైనా.. నిడదవోలులో ఘటన

నిడదవోలు, ఫిబ్రవరి 9: డబ్బులిస్తామని చెప్పి ఇద్దరు వీఆర్వోలు ఓ బాలికను శారీరకంగా అనుభవించిన ఘటనపై పోక్సో చట్టం కింద శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. విజయనగరం జిల్లాకు చెందిన బాలిక(14) తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో తెలిసిన వారింటికి వచ్చింది. ఆ బాలికకు డబ్బులు ఆశచూపి నిడదవోలుకు చెందిన షేక్ అఖిలాండేశ్వరి, బండారి లలిత, దాడిశెట్టి దుర్గారావు అనేవారు వ్యభిచార కూపంలోకి దింపారు. ఈ క్రమంలో నిడదవోలు మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేస్తున్న పార్ల వెంకట్రావు, ఇంజేటి చిట్టిబాబుల వద్దకు గురువారం రాత్రి దుర్గారావు బేరం మాట్లాడి బాలికను పంపాడు. ఆ బాలికను వారిద్దరూ గురువారం రాత్రి శారీరకంగా అనుభవించారు. తర్వాత బాలికను స్థానిక గణేష్‌చౌక్ సెంటర్‌లో దింపేందుకు వీఆర్వో చిట్టిబాబు వెళ్లాడు. అక్కడ ముందుగా మాట్లాడుకున్న మేరకు డబ్బులు ఇవ్వకపోవడంతో వీఆర్వో చిట్టిబాబుపై దుర్గారావు, మరికొంతమంది దాడిచేసి విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో బాలిక ఫిర్యాదు మేరకు ఆమెను వ్యభిచార కూపంలోకి దింపిన ముగ్గురు దళారులతోపాటు, అత్యాచారం చేసిన ఇద్దరు వీఆర్వోలపై పోలీసులు పోక్సో తదితర చట్టాల కింద కేసులు నమోదు చేశారు. అలాగే తమపై దాడిచేసి, డబ్బు లాక్కొని.. కులం పేరిట దూషించారంటూ వీఆర్వో చిట్టిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. దుర్గారావుతోపాటు మరికొంతమందిపై కేసులు నమోదైనట్లు నిడదవోలు ఎస్‌ఐ పులపా అప్పారావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ఆర్థిక సలహాలు ఇవ్వబడును.

★ వ్యక్తిగత వ్యవసాయ భూములకు, పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. 7997441253

AJS-179433

CHANGE OF NAME

★ I, Valluri Sri Krishna Koushik S/o Satya Manoj Valluri R/o 24-2-11, Munisibu Street, Mandapeta, B.R. Ambedkar Konaseema District. AP-533308 have changed my name from Valluri Sri Krishna Kowshik To Valluri Sri Krishna Koushik for all purposes. AJH-10107

4 Lines CLASSIFIED Rs.230/- Only

గోడల మధ్య ఇరుక్కుని వ్యక్తి మృతి



యానాం, ఫిబ్రవరి 9: రెండు గోడల మధ్య ఇరుక్కుని ఓ వ్యక్తి మృతిచెందాడు. యానాం చింతావారి వీధికి చెందిన గీదా శివ సుబ్రహ్మణ్యం(38) తన గోడకు అనుకుని ఉన్న మరో గోడ మధ్యలో ఇరుక్కుని మృతిచెందాడు. అయితే శివకు ఇతర కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ ఇంట్లో ఒక్కడే ఉంటాడు. తరచూ మద్యం మత్తులో ఉంటాడు. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో గోడపై కూర్చుని పడిపోయి ఇరుక్కుని ఉండవచ్చునని భావిస్తున్నారు. అయితే ఈ సంఘటన అర్ధరాత్రి 1 గంట నుంచి 2 గంటల మధ్యలో జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇరుగుపొరుగు వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అతి కష్టం మీద మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం

రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

చాగల్లు, ఫిబ్రవరి 9: ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి విమర్శించారు. చాగల్లులో జరిగిన రచ్చబండ కార్యక్రమానికి ఆమె విచ్చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దాశం స్వాతి సహా పలువురు మహిళలు మాట్లాడుతూ ఇళ్ల స్థలం లేదని, వైసీపీ నాయకులు వారికి కావలసిన వారికి మాత్రమే స్థలాలు ఇస్తున్నారని, అర్హులకు అన్యాయం చేస్తున్నారన్నారు. నిరుద్యోగి కార్తీక్ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ అన్నారు కాని ఇంతవరకు నోటిఫికేషన్లు విడుదల కాకపోవడం వల్ల అర్హతకు సంబంధం లేని పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు సంఘం సభ్యులు జీవీ సుబ్బారావు, కంకటాల బుద్ధుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్థానిక షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తానని, రైతులను, కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన సీఎం జగన్, స్థానిక ప్రజాప్రతినిధులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాళ్లముడుగు కాలువ వంతెనను వెడల్పు చేయాలని, కాలువ పూడిక తీయాలని కోరారు. లారీ అసోసియేషన్ తరపున పంగిడికి చెందిన పెదకాపు, ఎం.నాని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రావాలని ఎంతో చేశామని కాని ప్రభుత్వం ట్రాన్సుపోర్టు రంగంపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఐదు లారీలను నడిపేవాళ్లమని, ప్రస్తుతం ఒక్కలారీ కూడా నిర్వహించడం కష్టంగా ఉందన్నారు. లారీ యజమానులకు, డ్రైవర్‌లకు ప్రమాద బీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావలసిన బిల్లులు సకాలంలో రాకపోవడంతో అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నామన్నారు. దళిత సంఘం నాయకుడు చోళ్ల రాజు మాట్లాడుతూ దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్న వారికి ఉన్నత పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సంఘం తరపున కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దివ్యాంగుల పింఛను సొమ్ము పెంచలేదని, వివిధ కారణాలు చూపిస్తూ రాష్ట్రంలో 96000 మంది పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. వెంటనే వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. హోం మంత్రి సొంత నియోజకవర్గంలో జరుగుతున్న దాడులను ఆపలేని మంత్రి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల పింఛన్లు పెంచాలని, రద్దు చేసిన వాటిని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, ఉభయ గోదావరి జిల్లాల పర్యవేక్షకురాలు సుంకర పద్మశ్రీ, మండలాధ్యక్షుడు బి.రాంబాబు, ఎం.సత్యనారాయణ, పి.మురళీకృష్ణ, ఎండీ అమర్‌జహబేగ్, ఎండీ రఫీయుల్లా బేగ్, గెల్లా భాస్కరరావు, మట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

మోసం చేయడానికే జగన్ 'సిద్ధం'

రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

జగన్ అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారు

తునిలో ప్రభుత్వంపై ధ్వజమెత్తిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



ప్రజలకు అభివాదం చేస్తున్న షర్మిల

తుని రూరల్, ఫిబ్రవరి 9: తునిలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి వైసీపీ ప్రభుత్వం జగన్ పాలనపై ధ్వజమెత్తారు. తుని నియోజకవర్గ కేంద్రమైన తుని పట్టణంలో రోడ్‌షో, బహిరంగ సభలో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుని నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిలుకోటి పాండురంగారావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, తుని ప్రజలు షర్మిలకు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం గొల్ల అప్పారావు సెంటర్‌కు చేరుకుని అక్కడ జరిగిన సభలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడారు. అమలు కాని హామీల కోసం మాట్లాడకుండా ముఖ్యమంత్రి ఇప్పుడు సిద్ధమంటూ ముందుకు వస్తున్నారన్నారు. దేనికి సిద్ధమో చెప్పాలని నిరుద్యోగులను మోసగించడానికి సిద్ధమా, పోలవరం పక్కన పెట్టడానికి సిద్ధమా, రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేసినందుకు సిద్ధమా అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక హోదా ఊసే మరిచిందని ప్రతిపక్ష నేత చంద్రబాబు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దొందూ దొందే అంటూ ఎద్దేవా చేశారు. నాడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం 7 వేల డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తుంటే తాను అధికారంలోకి వస్తే 25 వేలు పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగులను నాలుగున్నరేళ్లు గాలిలో ఉంచి ఎన్నికల వేళ మెగా డీఎస్సీ కాస్త దగా డీఎస్సీగా మార్చి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు.

రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ

దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి హయాంలో వ్యవసాయం పండగలా ఉండేదని రైతు రాజై ఉన్నాడన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, గిట్టుబాటు ధరలు, పంటనష్ట పరిహారం ఉండేదని, ఇప్పుడు నష్టపోయిన రైతులను పట్టించుకున్న వారే లేరని అన్నారు. మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తానని నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతానని జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే నిస్సిగ్గుగా లిక్కర్ వ్యాపారం నిర్వహిస్తూ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు.

మంత్రి రాజా కాదు అనుభవించు రాజా

తునిలో జరిగిన సభలో స్థానిక మంత్రి రోడ్లు భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజాపై షర్మిల తీవ్రంగా విమర్శలు చేశారు. పేరుకే రోడ్లు భవనాల శాఖా మంత్రి అని రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంటుందని విమర్శించారు. మంత్రి ఇతర రాష్ట్రాల మద్యాన్ని తెప్పించి వ్యాపారం చేస్తున్నారని, ఇసుక మాఫియా, గుట్కా వ్యాపారాలు దగ్గరుండి నడిపిస్తున్నారని విమర్శించారు. మంత్రి పేరు దాడిశెట్టి రాజా కాదని, అనుభవించు రాజా అని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి హామీ మేరకు తునిలో భారీ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగిందని, ముంపునకు గురవుతున్న తాండవ నది రిటైనింగ్ వాల్ సమస్య దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఉండి ఉంటే పూర్తయ్యేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నియోజకవర్గ సమస్యలపై ఇచ్చిన హామీలు పెడచెవిన పెట్టిందని బంగాళాఖాతంలో కలిపేస్తానన్న దివీస్ పరిశ్రమను ఇప్పుడు దగ్గరుండి ప్రోత్సహిస్తోందని, తాండవ రిటైనింగ్ వాల్ ఊసే మరిచిందంటూ విమర్శించారు.

స్టేట్‌బ్యాంకు చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరం



గ్యాస్ కట్టర్‌తో లాకర్ల ధ్వంసం

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 9: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ చోరీ ఘటనపై గాలింపులు చేపట్టారు. అలాగే ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సురేష్‌బాబు శుక్రవారం ఉత్తరకంచి ఎస్‌బీఐ బ్యాంకుకు విచ్చేసి విచారణ చేపట్టారు. బ్యాంకులోని స్ట్రాంగ్ రూం లాకర్‌ను గ్యాస్ కట్టర్‌తో తెరిచిన వైనాన్ని ఆయన పరిశీలించారు. అలాగే బంగారం, నగదు ఏ మేరకు చోరీకి గురైందనే దానిపై బ్రాంచ్ మేనేజర్ కె. అశోక్ నాయక్, సిబ్బందిని ఆరా తీశారు. ఈ ఘటనలో ప్రధానంగా ఆరుగురు దుండగలు ఈ ఘటనకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. బ్యాంక్ చోరీకి పాల్పడే ముందు రెక్కీ కూడా నిర్వహించి చోరీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ వంటి సామగ్రితో చోరీకి పాల్పడి నలుగురు నిందితులు బయటకు సిలిండర్‌తో వెళుతున్న సీసీ ఫుటేజ్ దృశ్యాలు విడుదల చేశారు. చోరీకి పాల్పడిన ముఠా కారులో వచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో దొరికాయి. ఈ చోరీకి పాల్పడిన దొంగల ముఠా అంతరాష్ట్ర దొంగల ముఠా నేరస్తులుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరకంచిలో చోరీకి పాల్పడిన నిందితుల కారు తెలంగాణలోని భద్రాచలంలో కనిపించినట్లు తెలిసింది. ఈ చోరీలో దొంగలు తెరిచిన రెండు లాకర్లలో రూ.27లక్షల నగదు, 25 బ్యాగుల్లో రూ.48 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు ఉన్నట్లు సమాచారం. శుక్రవారం బ్యాంక్ లావాదేవీలు నిలిచిపోయాయి. చోరీకి పాల్పడిన దుండగులు లోపల వైర్లు కట్ చేయడంతో సర్వర్‌లు పని చేయకపోవడంతో లావాదేవీలు జరగడానికి వీలు లేకుండా పోయింది. శని, ఆదివారాల్లో సర్వర్లు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి సోమవారం నుంచి బ్యాంకు లావాదేవీలు పునరుద్ధరించేలా బ్యాంకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బ్యాంకు లాకర్లలోని పెద్ద లాకర్ జోలికి దుండగులు వెళ్లకపోవడం వల్ల దాదాపుగా రూ.13 కోట్లు విలువైన బంగారు ఆభరణాలు దొంగల బారిన పడకుండా బయటపడ్డాయనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. భారీ మొత్తంలో నగదు, ఆభరణాల చోరీకి గురవడంతో ఉత్తరకంచి బ్యాంక్ పరిధిలోని ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. తాము భద్రపరుచుకున్న బంగారు ఆభరణాల పరిస్థితి ఏంటని బ్యాంక్ అధికారులను ఆరాతీయగా 10 రోజుల వరకు ఏమీ చెప్పలేమని బ్యాంక్ అధికారులు అంటున్నారు.

విరాళాల వివరాలు ఇవ్వండి..

ద్రాక్షారామ ఈవోను ప్రశ్నించిన వైసీపీ నాయకులు, భక్తులు



ఈవోను ప్రశ్నిస్తున్న నాయకులు

ద్రాక్షారామ, ఫిబ్రవరి 9: ద్రాక్షారామ భీమేశ్వరస్వామివారి రథ నిర్మాణానికి సంబంధించిన ఖర్చుకు సంబంధించి అలాగే విరాళాల వివరాలు ఇవ్వాలని వైసీపీ నాయకులు, భక్తులు ఈవో పి.టి.వి సత్యనారాయణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. భీమేశ్వరస్వామివారి దేవస్థానం కార్యాలయానికి వైసీపీ నాయకులు దొంగ శ్రీధర్, అనిశెట్టి చంటి, వాసంశెట్టి సూరిబాబు, భక్తులు చక్కా సోమరాజు తదితరులు చేరుకుని ఈవోను స్వామివారి రథం నిర్మాణం, పూల డెకరేషన్‌కు లక్షలు ఖర్చు చేయడం, లక్షల రూపాయలతో డ్రైఫ్రూట్స్ కొనుగోలు చేయడంపై ప్రశ్నించారు. స్వామివారికి టీటీడీ సమర్పించిన వస్త్రాలు ఏమయ్యాయని నిలదీశారు. రూ.90 లక్షలతో స్వామివారి రథం నిర్మాణం మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేయించినట్లు చెప్పారని అలా అయితే భక్తుల నుంచి వసూలు చేసిన లక్షల రూపాయల విరాళాలు ఏమయ్యాయని ఈవోను ప్రశ్నించారు. దాతగా మంత్రి పేరుతో శిలాఫలకం వేయించారని, విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకంపై ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.

అపోహతో ఆరోపణలు చేస్తున్నారు: ఈవో

కాగా ఈ విషయంపై ఈవో పి.టి.వి సత్యనారాయణ మాట్లాడుతూ రథం విషయంలో అక్రమాలు జరిగాయని అపోహతో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు స్వామివారి రథం నిర్మాణానికి రూ.90 లక్షలు మంత్రి, అర్చకుల ద్వారా పెట్టుబడులు పెట్టినట్లు చెప్పారు. మంత్రి స్వయంగా రూ.30 లక్షలతో కలప కొనుగోలు చేశారని, అర్చకులు సహకారంతో భక్తుల నుంచి రూ.28 లక్షలు విరాళాలు సేకరించి రథం నిర్మాణానికి ఇచ్చినట్లు చెప్పారు. రథం నిర్మాణం మంత్రి వేణు సహకారంతో జరిగిందని ఆయన పేరుతో చిన్నపాటి శిలా ఫలకం వేయించామని, ఇతర దాతల పేర్లు పురావస్తుశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం శిలాఫలకం వేయిస్తామని తెలిపారు.

సచివాలయ ఉద్యోగులపై దాడి

పిఠాపురం, ఫిబ్రవరి 9: కాకినాడ జిల్లా పిఠాపురంలోని జగ్గయ్యచెరువు కాలనీలో గల 11వ వార్డు సచివాలయ ఉద్యోగులపై శుక్రవారం దాడి జరిగింది. సచివాలయంలో కొన్ని రోజులుగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ జరుగుతోంది. సర్వర్‌లో తలెత్తుతున్న సమస్యలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. ఉదయం నుంచి వేచి ఉన్నామని, ఇంకెంత సమయం పడుతుందంటూ కాలనీకి చెందిన దండం గంగాభవానీ అనే మహిళ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రామప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సమయంలో సచివాలయ మహిళా పోలీసు సంధ్యారాణి ఆ మహిళను మందలించి సర్దిచెప్పే ప్రయత్నం చేసింది. దీనితో గంగాభవానీ, మరోమహిళ, గంగాభవానీ బంధువు వచ్చి సచివాలయ ఉద్యోగులపై దాడికి పాల్పడ్డారు. ఇరువురి మధ్య తోపులాట జరిగింది. దీంతో వారికి గాయాలయ్యాయి. సచివాలయ ఉద్యోగులు పిఠాపురం పట్టణ పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని వివిధ వార్డు సచివాలయ ఉద్యోగులు వచ్చి సంఘీభావం తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

అన్నవరం, ఫిబ్రవరి 9: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం బెంగళూరుకు చెందిన కేపీ నాయుడు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆయన దేవస్థానం ఏపీఆర్వో ఎం.గణపతిరావుకు అందజేయగా ఆయన దాతను అభినందించి దాతకు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామి వారి ప్రసాదాలు అందించారు.

అధిక సంఖ్యలో మొబైల్ ఫోన్ల రికవరీ

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

అమలాపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): చాట్‌బాట్ సేవలను ప్రారంభించిన తర్వాత జిల్లాలో అత్యధికంగా మొబైల్ సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్టు అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ తెలిపారు. అమలాపురం పోలీసు క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాట్‌బాట్‌లో భాగంగా ఐదో విడతగా రూ.26.62 లక్షల విలువైన 170 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 8న జిల్లాలో చాట్‌బాట్ సేవలను ప్రారంభించగా ఇప్పటి వరకు రూ.1.08 కోట్ల విలువైన 674 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు ఎస్పీ తెలిపారు. చోరీకి గురైన మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఎస్పీ శ్రీధర్ అందజేశారు. సెల్‌ఫోన్లు రికవరీ చేయడంలో విశేషంగా కృషి చేసిన అడిషనల్ ఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా, క్రైమ్ సీఐ అబ్దుల్ సలాం, ఎస్‌ఐ ఎస్ఆర్ కిశోర్‌బాబు, ఏఎస్‌ఐ అయితాబత్తుల బాలకృష్ణ, హెచ్‌సీలు ఎంసీహెచ్ శేఖర్‌రాజు, కె.నాగేశ్వరరావు, కేవీ రమణ, ఎంవీ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు ఎల్.శ్రీను, జి.కృష్ణసాయి, ఎం.హరిబాబు, బీడీవీ ప్రసాద్, డి.అర్జునరావు, ఎ.సుభాకర్, ఆర్ఎస్‌సీహెచ్‌వీఎన్ ప్రసాద్, కె.సతీష్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9: అమలాపురం మెయిన్ రోడ్డులోని కెనరా బ్యాంకు ఎదుట తెల్లవారుజామున 108 అంబులెన్సు వాహనం మితిమీరిన వేగంతో వచ్చి ట్రక్కు ఆటోను ఢీకొంది. ప్రమాదం ధాటికి విద్యుత్ స్తంభం సైతం విరిగి వాహనంపై పడింది. ఈ ప్రమాదంలో ఆటో నేరుగా కెనరా బ్యాంకు మెట్ల పైకి వెళ్లిపోయింది. ట్రక్కు ఆటోలో ఉన్న డ్రైవర్ జనుపల్లికి చెందిన ఏవీవీ సత్యనారాయణకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. అంబులెన్సు డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

ఉద్యోగ అవకాశాలు

పల్నాడు జిల్లాలో ఆయిల్ పామ్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేయడానికి ఆసక్తి కలిగిన వారు క్రింది కాంటాక్ట్ నంబర్‌ను సంప్రదించగలరు.

అర్హతలు: Msc / Bsc / Diploma హార్టికల్చర్ లేదా అగ్రి కల్చర్

అనుభవం : ఏదైనా ఆయిల్ పామ్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా చేసిన అనుభవం లేదా 1-2 సంవత్సరాల ఉద్యాన మరియు వ్యవసాయ రంగాలలో క్షేత్ర స్థాయిలో ఉద్యోగం చేసిన అనుభవం కలిగి ఉండాలి.

వాల్యూ ఆయిల్ & గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

కాంటాక్ట్ నంబర్ : 8712636489

పోక్సో కేసులో రెండున్నరేళ్ల జైలు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులోని నేరస్తుడికి రెండున్నరేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 జూలై 26న ఓ బాలిక కిరాణా దుకాణానికి వెళ్లగా అదే సమయంలో అక్కడ ఉన్న బొమ్మూరుకు చెందిన కె.సుధీర్ కుమార్(సిద్దు) తన బైక్‌పైకి ఆ బాలికను బలవంతంగా లాగి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో బొమ్మూరు పీఎస్‌లోని అప్పటి ఎస్‌ఐ ఆర్.శివాజీ కేసు నమోదు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు రూ.2500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ పితాని శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. బొమ్మూరు సీఐ ఎండీ ఉమర్, అప్పటి ఎస్‌ఐ శివాజీ తదితరులను ఎస్పీ జగదీశ్ అభినందించారు.

పది కిలోల గంజాయి పట్టివేత

మోతుగూడెం, ఫిబ్రవరి 9: చింతూరు మండలం మోతుగూడెంలో పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా సీలేరు నుంచి ద్విచక్ర వాహనం మీద హైదరాబాద్ వివేకానగర్‌కు పది కిలోల గంజాయి తీసుకు వెళ్తున్న కల్యాణ్‌కుమార్, నరేంద్రలను పోలీసులు పట్టుకున్నారు. గంజాయి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని ఎస్‌ఐ జి.గోపాలరావు తెలిపారు. ఎస్‌ఐ వెంట హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆదివాసీ సంస్కృతిని పరిరక్షించుకోవాలి

చింతూరులో రేల పండుం

ఆకట్టుకున్న నృత్యాలు



మాట్లాడుతున్న సున్నం వెంకటరమణ

చింతూరు, ఫిబ్రవరి 9: కాలక్రమంలో మరుగునపడుతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 2013 నుంచి రేల పండుంని నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ చెప్పారు. చింతూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన జపాల్ సింగ్ ముండా కళా వేదికపై ముఖ్య అతిథిగా పాల్గొన్న సున్నం వెంకటరమణ మాట్లాడారు. ఐదో జాతీయ సాంస్కృతిక సంప్రదాయ సమ్మేళనం ఆదివాసీలు నిర్వహించుకోవడం, ఆ మేరకు వివిధ రాష్ట్రాలకు చెందిన ఆదివాసీ కళాకారులు పాల్గొని సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రాశ్చాత్య నాగరికత గుండంలో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు కొట్టుకుపోకుండా ఉండేందుకు, రానున్న ఆదివాసీ తరానికి ఆదివాసీ సంస్కృతిని గుర్తుచేయడమే ప్రధాన లక్ష్యంగా ఐదో రేల పండుంని నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. ముందుగా ఆదివాసీ పెద్దలు పాల్గొని ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఒడిసా, అసోం, తమిళనాడు, ఝార్ఖండ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆదివాసీ కళాకారులు పాల్గొని వారి వారి ప్రాంతాల ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు.

WALK - IN - INTERVIEW

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.

ఆంధ్రజ్యోతి

డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ (SR)

రాజమహేంద్రవరం, మండపేట, అమలాపురం

అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హత ఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.

పై అర్హతలు గల అభ్యర్థులు, ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.

ఇంటర్వ్యూ తేది: 13-2-2024 ఉ॥ 10:00 నుండి మ॥ 2 గంటలు వరకు

స్థలము : ఆంధ్రజ్యోతి కార్యాలయం

పోస్ట్ ఆఫీస్ పైన, ట్రంక్ రోడ్ (చెరుకూరి స్వర్ణాంజలి రోడ్), కంబాలచెరువు, రాజమహేంద్రవరం.

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11247

బ్రాంచి మేనేజర్ : 99854 11241

రామేశ్వరంలో చొల్లంగి తీర్థం

అల్లవరం, ఫిబ్రవరి 9: శ్రీరామునిచే శివలింగ ప్రతిష్ఠతో పురాణ ప్రసిద్ధి పొందిన అల్లవరం మండలం ఎస్.రామేశ్వరంలో పార్వతీ రామేశ్వరస్వామిని వేలాదిగా భక్తులు సందర్శించుకున్నారు. రామేశ్వరంతీరంలో సముద్ర స్నానాలకు భక్తులు పోటెత్తారు. రామేశ్వరస్వామి ఆలయంవద్ద చొల్లంగి తీర్థం మహంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ అంగాని రామారావు, దేవ స్థాన ఇన్‌స్పెక్టర్ జి.రామలింగేశ్వరరావు, ఈవోలు ఎస్.సత్యమహేంద్ర, బొక్కా వెంకటేశ్వరరావుల ఆధ్వర్యం లో భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

యానాం ఎస్పీగా రాజశేఖరన్ బాధ్యతల స్వీకరణ



యానాం, ఫిబ్రవరి 9: యానాం పోలీస్‌శాఖకు సంబంధించి ఉన్నతా ధికారి అయిన యానాం ఎస్పీగా పుదుచ్చేరికి చెందిన యు.రాజశేఖరన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు యానాం ఎస్పీగా పని చేసిన రఘునాయగం పుదుచ్చేరి సెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. యానాం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజ శేఖరన్‌ను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం, ఎస్‌ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బారావు కలవాసితో సత్కరించారు.

దిష్టిబొమ్మల్లా ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు

- పునాదులకే పరిమితమైన భవనాలు నిర్మిస్తారా
- అరుపులు, కేకలతో దద్దరిల్లిన మండల పరిషత్ సమావేశం

అమలాపురంరూరల్, ఫిబ్రవరి 9: ఈదరపల్లిలో సచివా లయ భవనాల నిర్మాణం పూర్తి చేస్తారా లేదా.. పునాదులకే పరిమితమైన హెల్త్‌క్లినిక్, ఇతర భవనాల నిర్మాణం పూర్తిచే స్తారా లేదా అని వైసీపీ తరఫున ఎన్నికైన ఎంపీటీసీ అడ పా సత్తిబాబు అధికారులను ప్రశ్నించారు. ఒక దశలో బిల్లు ల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని ఏఈ రాధాకృష్ణ అం టుండగా అధికారపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో సచివాలయ భవన నిర్మాణాలు పూర్తయి ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేశారు. ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. తాండవ గున్నేప ల్లి అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు మాట్లాడు తూ గృహనిర్మాణ లబ్ధిదారులకు రుణాలు ఎప్పుడు ఇస్తారా ని గృహనిర్మాణశాఖ అధికారులను ప్రశ్నించారు. సొంత స్థ లం ఉండి ఇల్లు కట్టుకుంటాం మహాప్రభో అంటే రుణాలు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ అడపా సత్తిబాబు మాట్లాడుతూ మా గ్రామాన్ని ఎవరూ పట్టించు కోవడంలేదని ప్రజాప్రతినిధుల తీరును ప్రశ్నించారు. మం డల పరిషత్ ఉపాధ్యక్షుడు ఉన్నపల్లిలో గ్రామంలో ప్రభుత్వ భవన నిర్మాణాలు ఎందుకు పూర్తి కావడంలేదని ప్రశ్నించా రు. కాంట్రాక్టర్ల వెంట పడి పనులు చేయించుకోవాలని ఎం పీపీ భాగ్యలక్ష్మి సూచించారు. అరుపులు, కేకలు వేయడాని

రూ.1.60లక్షలతో మిగులు బడ్జెట్ ఆమోదం

2024-25 సంవత్సరంలో బడ్జెట్‌లో అన్ని పద్దుల కింద రూ.91,28,37,000 ఆదాయం రాగా అన్ని పద్దుల కింద రూ.91,26,77,000 వ్యయమవుతున్నట్టు అంచనా వేశారు. రూ.1.60లక్షల మిగులు బడ్జెట్‌ను సమావేశం ఆమోదం తెలిపింది.

మండిపడ్డారు. ఒక దశలో సత్తిబాబుకు అదే పార్టీ నుంచి ఎన్నికైన ఎంపీటీసీలు అడ్డు తగలడంతో తీవ్ర స్థాయిలో వి రుచుకుపడ్డారు. కామనగరువు బాలయోగి కాలనీ, అల్లిరెడ్డి వారి కాలనీల్లో తాగునీటికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ఎంపీటీసీ గుత్తుల అనిత అధికారుల దృష్టికి తీసు కువచ్చింది. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ కూడా లేక పోవడంతో మురుగునీరు దిగే పరిస్థితి లేక ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఈదరపల్లిలో ఇంటింటికీ కుళాయి అన్నారు. ఎక్కడా నీరు రావడం లేదని ఎంపీటీసీ సత్తిబాబు ప్రశ్నించారు. పిల్లర్ దిమ్మల అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని ఫొటోలను ప్రదర్శించారు. ఎంపీటీసీ రేవు శ్రీను మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోళ్లపాలెం, కామనగరువు తదితర ప్రాంతాల్లో నిత్యం ప్రమాదాలు జరు గుతున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కో రారు. ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ మాట్లాడుతూ బిందా దగరువులోని జనతా కాలనీలో మూడు దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోయారని ఆవే దన వ్యక్తంచేశారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించక పోతే ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరిస్తూ అధికారు



పునాదులకే పరిమితమైన భవనాల చిత్రాలను ప్రదర్శిస్తున్న ఎంపీటీసీ సత్తిబాబు

లు, ప్రజాప్రతినిధులకు లేఖ అందజేశారు. జంగిలీ క్రియేటి న్న పనులు చేయకపోవడంవల్ల కామనగరువు నుంచి రం గాపురం వెళ్లే రహదారి అధ్వానంగా మారిపోయిందని కా ర్పొరేషన్ డైరెక్టర్ కొల్లి రమేష్‌బాబు పేర్కొన్నారు. ఉపాధిహా మీలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రస్తుతం చేయడంలేద న్నారు. పేరూరులో న్యూయార్క్‌ను నూతనంగా ఏర్పాటు చే యాలని ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా రెండో పంటను రైతులు వ దిలేసుకుంటున్నారని ఎంపీటీసీ చొల్లంగి సుబ్బారావు డ్రైయి న్స్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో దో మల బెడద పెరిగిపోయిందని, నివారణా చర్యలు చేపట్టాల ని సభ్యులు కోరగా పంచాయతీ నిధులతో చర్యలు తీసుకో వాలని ఈవోపీఆర్డీ జి.మల్లికార్జునరావు సూచించారు. పంచా యతీల్లో నిధుల ఎక్కడ ఉన్నాయని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో జడ్పీటీసీ పందిరి శ్రీహరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పోలమూరి బాలకృష్ణ, ఎం పీడీఓ అంకం హిమమహేశ్, సర్పంచ్ గంగుమళ్ల ఏసు బాబు, పొణకల గణేష్, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఎన్నికల గారడీ

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9: సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడ టంతో ఇళ్ల రిజిస్ట్రేషన్ల పేరుతో ప్రజలను వైసీపీ మోసం చేసిందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఉచ్చిలిలో బాబుష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ ఎన్నికల గారడీ చేస్తుందని మీ జిమ్మిక్కులకు ప్రజలు మోసపోయే రోజులు పోయాయన్నా రు. అనంతరం ఇంటింటికీ వెళ్లి బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో టీడీపీ మండలాధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, దేవ స్థానం మాజీ చైర్మన్ తోలుకూరి సుబ్బరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు ముళ్లపూడి భాస్కరరావు, కరుటూరి నరసింహారావు, జుజ్జవరపు హరిబాబు, తోట రజని, మెర్ల రాము, పాలంగి రవీంద్ర, మట్టా లక్ష్మి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

దగా ప్రభుత్వాన్ని సాగనంపండి

● నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపు

రామచంద్రపురం, ఫిబ్రవరి 9: మాట తప్పను, మడమ తిప్పను ని ప్రజలను దగాచేసిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కమ్మకోడిపి కార్పొరేషన్ సాయిరెడ్డి సమావేశంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి మద్దతు కోరారు. తెలుగు దేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడటానికి వారి వంతు పాత్రను పోషించాలని ఆయన కోరారు. అనంతరం నాగిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో సుబీదవ చారిటబుల్ ట్రస్టు ద్వారా వృద్ధుల అన్నదాన కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. జనసే న ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రామసన్, అక్కుల రిష్యంత్‌రాయ్, మేడిశెట్టి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10,116 విరాళం

మామిడికుదురు, ఫిబ్రవరి 9: అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి నర్సా పురానికి చెందిన రాయప్రోలు సత్యనారాయణ, శిరీష దం పతులు రూ.10,116ను విరాళంగా అందించారు. ప్రతీ సం వత్సరం తమ పెళ్లి రోజైన మే 27న అన్నదానం జరిపిం చాలని కోరినట్టు సహాయ కమిషనర్ జిమావడి తెలిపా రు. విరాళమందించిన భక్త దంపతులకు స్వామివారి చి త్రపటంతోపాటు ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

వెంకన్నకు ఒక్కరోజు ఆదాయం రూ.1.53లక్షలు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9: కోనసీమ తిరుమల వాడప ల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సోమవా రం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకు న్నారు. వివిధ సేవలద్వారా రూ.1,53,012 లభించినట్టు డీసీ బి.కిశోర్‌కుమార్ తెలిపారు.

శనేశ్వరస్వామికి రూ.లక్ష విరాళం

కొత్తపేట, ఫిబ్రవరి 9: మందపల్లి మందేశ్వర(శనేశ్వర) స్వామివారికి శుక్రవారం తునికి చెందిన వెలివెల సీతారా మాంజనేయప్రసాద్-లక్ష్మీనాగరత్నంల కుమారుడు సాయి సమీర్ అన్నదాన ట్రస్టుకు రూ.1,00,050ను సమర్పించారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ కె.విజయలక్ష్మి స్వామి వారి చిత్రపటం, శేషవస్త్రం అందించారు.

సఖినేటిపల్లిలంక ఎంపీటీసీ మృతి

అంతర్వేది, ఫిబ్రవరి 9: సఖినేటిపల్లి మండలం సఖినే టిపల్లిలంక ఎంపీటీసీ రుద్రరాజు వెంకట్రాజు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలి పారు. ప్రజలకు ఎన్నో సేవలు అందించి వెంకట్రాజు మ న మధ్య లేకపోవడం విచారకరమని జెడ్పీటీసీ మాజీ ప్రభు త్వ రైతుగా పల్లి సూర్యారావు అన్నారు. ఎంపీపీ వీరా మల్లిబా బు, ఎంపీటీసీ బైరా నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక పెద్దలు రుద్రరాజు కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు.

నేదునూరులో చోరీ

అయినవిల్లి, ఫిబ్రవరి 9: నేదునూరుకు చెందిన చిలు వూరి వెంకటసూర్యనారాయణరాజు ఇంటికి తాళంవేసి ఊ రు వెళ్లగా దొంగలు పడ్డారు. శుక్రవారం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగులగొట్టి బీరువా తలుపులు తె రిచి ఉండడాన్ని గుర్తించారు. బీరువాలో దాచివుంచిన బంగా రం, వెండి వస్తువులు ఆభరణాలు గుర్తెరిగినట్టు పోలీసుల కు ఫిర్యాదు చేశారు. సీఐ డి.ప్రశాంత్‌కుమార్, క్లూస్ టీమ్ తో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సూర్యనారాయణ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నట్టు ఎస్‌ఐ బి.రాజేష్‌కుమార్ తెలిపారు.

మార్చి 12న రాష్ట్రస్థాయి యోగా పోటీలు

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9: అమలాపురం శ్రీకా మాక్షి పీఠం మహాసంస్థానంలో ప్రేమమందిరం చిన్నారు లతోపాటు ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యోగాసనాల పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహించారు. ఈ పోటీలను నవ్య నిర్దేశిక అంతర్జాతీయస్థాయి యోగా జడ్జి మోటూరి భైరవస్వామి వ్యవహరించారు. యోగా శ్రీ నివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు స్వ ర్ణ పతకాలు, యోగ్యతా పత్రాలను పీఠాధిపతి కామేశ్వర రాజు అందజేశారు. ప్రధమస్థానం సాధించిన విద్యార్థుల ను మార్చి 12న నల్లచెరువులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపిక చేసినట్టు యోగా గురువు శ్రీనివాస్ తెలిపారు.

వదంతులు నమ్మవద్దు : నామన

మామిడికుదురు, ఫిబ్రవరి 9: పి.గన్నవరం అసెంబ్లీ అ భ్యర్థిత్వంపై వచ్చిన వదంతులను నమ్మవద్దని జడ్పీ మా జీ చైర్మన్ నామన రాంబాబు పేర్కొన్నారు. మగటపల్లిలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో తాను మా ట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఏ పార్టీకి పార్టీ అధిష్ఠానం కేటాయించలేదని తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షుల కేటాయింపుపై వస్తున్న వదం తులను ఆయన ఖండించారు. కార్యక్రమంలో పార్టీ నా యకులు గుత్తుల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీహాలు కోసం వినతి

మండపేట, ఫిబ్రవరి 9 : మండలంలోని తాపేశ్వరం, ఇప్పనపాడులో 300 వరకు విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఉన్నాయని తమకు అవసరమైన కమ్యూనిటీ హాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, కమ్యూనిటీ హాలు నిర్మించా లని సంఘ నాయకులు వీరమల్లు శ్రీనివాస్, సారధ్యంలో సంఘీయులు తోటను కలిసి వినతిపత్రం అందజేశారు.

అట్టహాసంగా బుచ్చిబాబు జన్మదిన వేడుకలు



బుచ్చిబాబుకు జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

ఐ.పోలవరం, ఫిబ్రవరి 9: ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దాట్ల బుచ్చిబాబు 51వ పుట్టినరోజు వేడు కలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ముదునుళ్లలోని ఆయన స్వగృహం వద్ద ఈ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గం నలు మూలల నుంచి భారీ సంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి బుచ్చిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలవారీగా నాయకులు కార్యకర్తలు బుచ్చిబాబును గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బుచ్చిబాబు తన ఇష్టదైవం వీరేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపం డితుల ఆశీర్వచనం తీసుకున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, నాగిడి నాగేశ్వరరావు, గు త్తుల సాయి, పేరాబత్తుల రాజశేఖర్, మందాల గంగాసూర్యనారా యణ, గోలకోటి దొరబాబు, పెన్మెత్స జగ్గప్పరాజు, పొద్దోకు బాబు, నడింపల్లి సుబ్బరాజు, సానిరాజు సూరిబాబురాజు, దాట్ల వృష్టి, కాశిప్రేడ రాజేష్, బిల్లి అశోక్, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, సాకా సీతాదేవి, గాదిరాజు బుచ్చిక్రిష్ణంరాజు, ముదునూరి రామ లింగరాజు, గుబ్బా నూకరాజు, శ్రీనుబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీలో రహదారి భద్రతా వారోత్సవాలు

రామచంద్రపురం, ఫిబ్రవరి 9: జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మోడరన్ కళాశాల అడిషనల్ లయన్. జి.వి.రావు పర్య వేక్షణలో విద్యార్థులు ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించా రు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల ధర్నా



అమలాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

- అక్రమంగా అరెస్టుచేసిన వారిని విడుదల చేయాలి
- తహసీల్దారు కార్యాలయాల వద్ద నిరసన
- ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ బాయ్‌కాట్

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9: ఆశా వర్కర్ల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ అమలాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అ మలాపురం, పేరూరు, బండారులంక, బీసునపల్లి, పీహెచ్ సీల పరిధిలోని ఆశా వర్కర్లు ధర్నాలో పాల్గొన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పీఎఫ్ సదుపా యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వాలని నినాదా లు చేశారు. సమస్యల పరిష్కారం కోసం అందోళన కొనసా గిస్తామన్నారు. ధర్నాలో ఆశా వర్కర్ల సంఘం రమాదేవి, భు వనేశ్వరి, నర్మదతి, జేవీ, సుజాత, శ్రీలక్ష్మి, మంగ, దుర్గ తది తరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు.

ఆత్రేయపురం: శుక్రవారం తహసీల్దారు కార్యాలయంవద్ద మండలంలోని ఆశా వర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరిం చాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసి తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, జేబీరాణి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

సెలవులేని ఉద్యోగం చేస్తున్నాం: ఆశాల ఆవేదన

ఆలమూరు: సెలవులులేని ఉద్యోగం చేస్తున్న మా సమ స్యలను గుర్తించి మాకు న్యాయం చేయాలని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తంచేస్తూ నిరసన తెలిపారు. ఆలమూరు రెవె న్యూ కార్యాలయంవద్ద శుక్రవారం మండల ఆశావర్కర్లు ధర్నాచేసి నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో ఆశావర్కర్ల నాయకులు కె.పోసమ్మ, ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

మామిడికుదురు: ఆశా వర్కర్ల సమస్యలపై విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆశా వర్కర్, సీఐటీయూ నా యకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలంటూ మామిడికుదురు తహసీల్దార్ కా ర్యాలయం ఎదుట ఆశాలు శుక్రవారం నిరసన తెలిపారు.

శుక్రవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆశాలు బాయ్‌కాట్ చేశారు. అనంత రం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

అంబాజీపేట: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరు తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్ద ఆశా వర్కర్లు నిరసన దీక్ష చేపట్టారు. ప్రభుత్వం తమ నాయకులను చర్చలకు పిలిచి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆశావర్కర్ల సంఘ అధ్యక్షురాలు బీర ఎస్తేరారాణి మండిప డ్డారు. సంఘ కార్యదర్శి తంతకోట మేరీ ప్రమీల, స్వరూప రాణి, సందరీకుమారి, ఎన్.రాజేశ్వరి, వసంత, వరలక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయంవద్ద శుక్రవారం నిర సన కొనసాగించారు. తహసీల్దార్ టి.మల్లిఖార్జునరావుకు వి నతిపత్రం అందించారు. ఆందోళనకు ఏఐసీసీ కోఆప్షన్ సభ్యుడు దీక్షల అబ్బాయి మద్దతు తెలిపారు. ఆందోళనలో కెనుబాబీవి, డి.జ్యోతి, డి.వరలక్ష్మి, జి.మమత, ఆర్.సమత, బిదుర్గాభవాని, కె.ఆదిలక్ష్మి, సీహెచ్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

పి.గన్నవరం: డిమాండ్ల సాధనకు పి.గన్నవరం తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు నిరసన దీక్ష చేశా రు. నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురా లు నక్కా సుబ్బలక్ష్మి, సభ్యులు యు.సుమాంజలి, కె.జ్యోతి, సిహె చ్ కృష్ణకుమారి, జి.కనకలక్ష్మి, బి.రాజకుమారి, ఎం.డేవి, కె.బాలా తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ శుక్ర వారం రాయవరం తహశీల్దార్ కార్యాలయంవద్ద ఆశా కార్య కర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్ల సంఘ నాయకురాలు జి.దుర్గ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, జీతా లపెంపు తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ద్రాక్షారామ: ఆశా కార్యకర్తలను పోలీసులు నిర్బంధించ డాన్ని నిరసిస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముం దు ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారంనుంచి విధుల బహిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం నాయకు లు సుభాషిని, దేవి, గీత, లలిత అధిక సంఖ్యలో ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

రావులపాలెం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరి చాలంటూ ఆశావర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. రావులపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన ఆశావర్కర్లు నిరసనకు దిగారు. దీనిలో భాగంగా ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని డిమాండ్ చేశారు.

కాట్రేనికోన: తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆశావర్కర్లు ఆందోళన కొనసాగించారు. అరెస్టు చేసిన ఆశా లను విడుదల చేయాలని నినాదాలు చేశారు. తహసీల్దార్ ప్రకాశ్‌కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు విప్పర్తి మోహన్‌రావు, కార్యదర్శి విత్తనాల రాంబా బు, గోడ దుర్గ, ఎన్.లీల, ఎ.సింహాచలం, ఎస్.రత్నకుమారి, ఎం.రమాదేవి, ఎం.దుర్గ, ఎ.సుజాత పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మెకు బీజేపీ సంఘీభావం

కొత్తపేట: ఆశావర్కర్లు న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యా నందం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో ఆశావర్కర్లు చేస్తున్న ధర్నా కార్యక్రమానికి సత్యా నందం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడు తూ ఆశావర్కర్ల సమస్య ఆదుకోవడానికి చర్చలు తప్ప ఈ పార్టీ రాష్ట్ర చారు. ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. కార్య క్రమంలో బీజేపీ నాయకులు అన్నం సత్యనారాయణ, ఎ.సుధాకర్, పలాటి మాధవస్వామి పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనా దినోత్సవ ర్యాలీ

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9: సమాజంలో బలహీనవర్గాల దోపిడీని నిరోధించాలని ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని కార్మికశాఖ సహాయ కమిషనర్ పి.గంగాలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బ్యాంకు కా లనీ, కార్మిక శాఖ కార్యాలయం నుంచి ఏర్పాటుచేసిన మీదుగా ముమ్మిడివరం గేటు సెంటర్ వరకు చేపట్టిన వెట్టిచాకిరీ నిర్మూలనా దినోత్సవ ర్యాలీని ఆ మె ప్రారంభించారు. కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సహాయ కార్మిక అధికారిణి జి.లక్ష్మీస్నేహ, వివిధ విభాగాల ప్రతినిధులు డి.రమేష్‌బా బు, ఎంప్లాయీస్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు ప్రగతికి అవరోధాలు: ఎమ్మెల్సీ ఐవీ

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9: సమాజంలో పేరుకుపోతున్న మూఢన మ్మకాలు ప్రగతికి అవరోధంగా మారుతున్నాయని పీడీఎఫ్ ఎమ్మెల్సీ ఐల్ల వెంకటేశ్వరరావు(ఐవీ) పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలు ఎంతో పురో భివృద్ధి సాధిస్తున్న నేటికీ సమాజంలో మూఢనమ్మకాల ప్రభావం ఇంకా చో టుచేసుకుంటున్నారు. జనవిజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పథ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజాసైన్స్ కళాయాత్ర శుక్రవారం అమ లాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిర్వహించారు. జేవీవీ జిల్లాశాఖ అ ధ్యక్షుడు డాక్టర్ ఇలాడ్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కళాజాతాకు ఎమ్మె ల్సీ ఐవీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని సూచించారు. కళాజాతాలో భాగంగా విద్యా ర్థులు ప్రదర్శించిన సైన్స్ రూపకాలు, నాటికలు, గేయాలు అందరినీ ఆకట్టు కున్నాయి. హిందూ ముస్లిం క్రైస్తవులు పేర్చిన మానవుడే అంటూ ప్రద ర్శించిన కళారూపం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభ లో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, జేవీవీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెలికాని స్టాలిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి మాట్లా డారు. రాష్ట్ర నాయకుడు జి.మురళీధర్ నాయకత్వంలో కళాజాతాలో జిల్లా కార్యదర్శి క్వాజా మొహిద్దీన్, భాస్కరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9: కొత్తపేట ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ శుక్ర వారం ర్యాలి జడ్పీ హైస్కూల్‌లో 8 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలపై సూచనలు అందించారు. సెక్టార్, బూత్‌లెవెల్ అధికారులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. అనంత రం మెర్లపాలెం, నార్కెడుమిల్లి గ్రామాల్లో భూసర్వే పనులను పరిశీలించారు.

'పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి'

రామచంద్రపురం, ఫిబ్రవరి 9: పోలింగ్‌స్టేషన్‌లలో కనీస సదుపాయాలతో పాటు ప్రతి భవనం భౌతిక స్థితి, ఆర్డర్ ఫోర్, భవనం ర్యాంప్, తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించి తగినచర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఎస్.సుధాసాగర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన నియోజకవర్గంలోని ఎ.ఇ.ఆర్.ఓలకు, సెక్టార్ అధి కారులకు, పోలీసు అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మిషన్‌ల పై ఓటర్లకు అవగాహన కల్పించా లని సెక్టార్ అధికారులకు సూచించారు. తహశీలం మిషన్ నీల పనిచేయ విదానంపై సెక్టార్ అధికారులకు శిక్షణనిచ్చారు. సమావేశంలో ఎ.ఇ.ఆర్.ఓలు, సెక్టార్ అధికారులు, బీఎల్ఓలు, పోలీసుఅధికారులు పాల్గొన్నారు.

దేవదాయశాఖ అధికార పూజలు

అయినవిల్లి, ఫిబ్రవరి 9: జిల్లా దేవదాయశాఖ అధికారిగా బాధ్యతలు స్వీక రించిన డి.గంగమహేశ్వరరావు శుక్రవారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామిని ద ర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి సత్కరించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.5కోట్లు మంజూరు

మండపేట, ఫిబ్రవరి 9 : మండపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం రూ.5కోట్లను విడుదల చేసిందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు శుక్రవారం చెప్పారు. మండపేటలో ఏర్పాటుచేసిన ప్రత్యేక విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు నూతనలైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. దీనాయంలో ఐటీచేసిన రూ.6కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

ఫుడ్‌ఫెస్ట్‌తో విద్యార్థుల్లో స్నేహభావం

ఆలమూరు, ఫిబ్రవరి 9: విద్యార్థుల్లో స్నేహభావం, తోటివారితో సమానంగా తినవద్ద ఉన్న వారిని పంచుకునే బంధం ఏర్పాటుతుందనే ఉద్దేశంతో ఫుడ్‌ఫెస్ట్ నిర్వ హించినట్టు ఆలమూరు క్రీడిస్ట్ హైస్కూల్ డైరెక్టర్ కెముల్లారావు అన్నా రు. ఆలమూరు క్రీసెంట్ హైస్కూల్‌లో శుక్రవారం ఫుడ్ ఫెస్ట్ ఏర్పాటు చేశారు.

సాంస్కృతి, సంప్రదాయాలకు సామూహిక భోజనాలు

రావులపాలెం, ఫిబ్రవరి 9: సాంస్కృతిక సంప్రదాయాలకు సామూహిక భోజనాలు ప్రతీకగా నిలుస్తాయని సిద్ధార్థ పాఠశాల డైరెక్టర్ కెముల్లారావు అన్నారు. స్థానిక పా ఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. దీని విశిష్టతను వివరించారు.

దళిత సింహగర్జనకు కాపు జేఏసీ మద్దతు

రావులపాలెం, ఫిబ్రవరి 9: మాజీ ఎంపీ హర్షకుమార్ ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత సింహగర్జనకు రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం, జేఏసీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు జేఏసీ నాయకులు తెలిపారు. స్థానిక కళ్యాణ మండపంలో కొత్తపేట నియోజకవర్గ కాపు జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీఎస్టీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడారు.

నేటి నుంచి ఇందుపల్లిలో సౌరయాగం ప్రారంభం

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9: ఇందుపల్లిలో శ్రీ ఛాయా సంజ్ఞ సమేత సూర్య నారాయణస్వామి వారి పూర్ణక సౌరయాగం ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకు డు గొర్తి గోపాలకృష్ణ తెలిపారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే సౌరయాగం 18వ తేదీ పూర్ణాహుతితో ముగుస్తుందన్నారు. అన్నసమారాధనతో ముగుస్తుందని వారు ప తిరోజు ఉదయం 11 గంటలకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు.

గర్భిణులకు భోజనాలు పంపిణీ

పి.గన్నవరం, ఫిబ్రవరి 9: పి.గన్నవరం సీహెచ్‌సీలో వేమ ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణులకు భోజనాలు అందించారు. ఆసుపత్రి ప్రధాన వైద్యుడు అప్పారి సూర్యనారాయణ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రావూరి సత్యనారాయణ, నల్లా శివరామకృష్ణ, గుర్రం అయ్యప్ప, కోరుకొండ జాన్, నేలపూడి రామకృష్ణ, కొమ్ముల వెంకట తదితరులు పాల్గొన్నారు.

పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అంతర్వేది, ఫిబ్రవరి 9: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్ర జలకు చేరువచేసే విధంగా 9, 10, 11 తేదీల్లో దేశ వ్యాప్తంగా జరుగుతున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస నగేష్ కార్యకర్తలను కోరారు. ప్రవాస యోజనలో భాగంగా ఆయన శుక్రవారం సఖినేటిపల్లి లంక, సఖినేటిపల్లి గ్రామాల్లో కార్యకర్తలను కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించా రు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పటాప సూర్యనారాయణ, గుండుబోగుల వీ రవెంకటసత్యనారాయణ, యెనుముల సతీష్, పోలిశెట్టి గంగాకోనేరిబాబు, వాస్కూరి వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేందుకు పీఎం నరేంద్రమోదీ కృషిచేస్తున్నారని ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జ్ కొర్లి సూర్యారావు అన్నారు. మండలంలోని ముక్కామల, వక్కలంక, కుమునూరుగరువు గ్రామాల్లో కేంద్రం లోని గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కముజు శ్రీను, గుంటూరి సత్యవర్ధ, అప్పన గణపతిరావు, గుత్తుల సత్యనారాయణమూర్తి, శ్రీకాకోళపు పవన్, సూర్యనారాయణ, గోళ్ల రాము, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

We RAPAKA RAJA KUMAR AND POTHULA SHAILU parents of minor child the undersigned rapaka Ephraim Raj (New name) R/o. D.no. 1-214 Srungaravarapadu Village, Sakhinetipalli mandal Dr.B.R. Ambedkar Konaseema Dist. A.P. 533 250. We have changed our minor child name from Rapaka Ephraim (Old name) to RAPAKA EPHRAIM RAJ (New name). Hence be called as RAPAKA EPHRAIM RAJ. This is for kind information to all concerned.

జిల్లాలో 91.9శాతం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

ముమ్మిడివరం, ఫిబ్రవరి 9: నులిపురుగుల నివారణకు 19 సంవత్సరాలలో పు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని డీఎంహెచ్‌వో దూ రాడిదొర వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ముమ్మిడివరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా దురాదదొర మాట్లాడుతూ 3,06,833 మందికి పంపిణీ లక్ష్యం కాగా శుక్రవారం 2,81,979 మందికి పంపిణీచేసి 91.9శాతం సాధించి నట్టు ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, బడి బయట గల పిల్లలను అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీచేసి వా టిని భోజన అనంతరం మింగించే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశం సూచించారు. కార్యక్రమంలో వైద్యులు యేసుగోపాలకృష్ణ, సూపరింటెండెంట్ వి. సంపూర్ణ, సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం పరిమళ పాల్గొన్నారు.

ముకిపురం: విశ్వేశ్వరాయపురంలో శుక్రవారం డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో విశ్వేశ్వరాయపురం సర్పంచ్ సీహెచ్ హేలీక, గుబ్బల సత్యనారాయణ, చె ల్లబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండపేట: మండపేట పీఎంపీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నులి పు రుగుల ఆల్బెండజోల్ మాత్రలను సంఘ సభ్యులు పట్టణంలోని రాజీవ్ గృ హకల్ప, పెద్దమ్మతల్లి ఆలయానికి వచ్చిన భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సంఘ అధ్యక్షుడు కె.సత్యనారాయణ, సుంకర బాలాజీ, మండిపూడి చంద్రశేఖర్, పి.వాసు పాల్గొన్నారు.


రామచంద్రపురం: శుక్రవారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లల విద్యార్థులకు ఏఎన్ఎంలు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకో వడం వలన కడుపులో నులి పురుగులు నశిస్తాయన్నారు.

మామిడికుదురు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ని లిపురుగుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 9799 మంది పిల్లలకుగాను 9594 మందికి మాత్రలు పంపిణీ చేసినట్టు నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.సన్యరత తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: మండలంలోని తూర్పులంక హైస్కూల్ వద్ద జాతీయ నులిపు రుగు నివారణలో భాగంగా ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. పీహెచ్‌సీల పరిధిలో పలు చోట్ల డాక్టర్ వైభాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎస్.సుమలతల ఆధ్వర్యంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలు, గోడిగురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు చెల్లుబోయిన ఆంజనేయులు, కడలి గంగ చలం, తోట శ్రీదేవి, చిట్టినీడి శ్రీదేవి, గురుకుల ప్రిన్సిపాల్స్ ఎస్.శ్రీనివాస్, కిరణ్మ యిలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర పీహెచ్‌సీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని పిల్లలకు నులిపురుగుల నివార ణలో భాగంగా శుక్రవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్టు వైద్యాధికారిణి రత్నకుమారి తెలిపారు.

నేషనల్ డీవార్మింగ్ డే ఆకారంలో విద్యార్థులు



అమలాపురం రూరల్: కామ నగరువు ఆదిత్య పాఠశాలలో నేష నల్ డీవార్మింగ్ డేను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ప్రిన్సిపా ల్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సుధ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులు నేషనల్ డీవార్మింగ్ డేలో భాగంగా ఎ న్‌డీడీ ఆకారం కూర్చుని ప్రదర్శన నిర్వహించారు.

మంచినీటి చెరువు పనులు పటిష్ఠంగా చేయాలి

అల్లవరం, ఫిబ్రవరి 9: మండలంలోని కొమరగిరిపట్నం పేట్టువ్వ వెంకన్న చెరువు రూ.4.95 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు పటిష్ఠంగా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాస్ సూచించారు. జలజీవన్ మిషన్‌లో చేపట్టనున్న మంచినీటి చెరువు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు, అధికారులతో పరిశీ లించి సాంకేతిక సూచనలు చేశారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ కృష్ణారెడ్డి, డీఈఈ పార్థసారథి, ఏఈ జస్వాని, సర్పంచ్ రాకాపు విజ యలక్ష్మి, ఎంపీటీసీ పెన్మెట్టి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు ఎవివి సత్యనారాయణ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
అమలాపురం మెయిన్ (బ్రాంచ్ 2429)
ఫోన్: 08856-232194, 8331015631.

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునదేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారు తమ బ్యాంకు లోని బంగారు ఆభరణాల రుణ బకాయిలను చెల్లించనందున వారి బంగారు నగలను వేలం వేయబడును. వేలం తేదీ 19.02.2024 ఉదయం 1.00 గంటల నుండి 02.02.2024 తేదీ నుండి వేలం కలదు. ఖాతాదారులు వేలానికి ముందే బాకీ చెల్లించవలెను.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
180100035929	శ్రీ శ్రీనివాస్, సత్య దేవి సత్యనారాయణ మార్గ్ 2 164, అమలాపురం-533210	4.5 గ్రా

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు 19.02.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలకు బ్రాంచ్ వద్దకు రావలెను. (2) ధరావత్తు రూ.10,000/- డిపాజిట్ చేయవలెను. (3) ఇతర వివరాలకు బ్రాంచ్‌ను సంప్రదించగలరు: 8331015631.

తేది: 10.02.2024, ప్రదేశం: అమలాపురం   సం/- చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్

ముమ్మిడివరం నగర పంచాయితీ

ఆర్.సి.నెం. 19/2024/ఎ1   తేది: 09-02-2024

బహిరంగ వేలం నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయితీ రెవిన్యూ విభాగమునకు సంబంధించి 2024-25 సంవత్సరమునకు గాను రోజువారీ మార్కెట్ మరియు వారపు సంత రుసుములు/ఆశీలు వసూలు చేసుకొనే హక్కును గుత్తకిచ్చుటకు గాను ది.16-02-2024వ తేదీ శుక్రవారం ఉదయం గం.11.00లకు నగర పంచాయితీ కార్యాలయములో కమీషనరు వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే బహిరంగ వేలం నిర్వహించబడును.

ధరావత్తు: రూ.1,00,000/-లు
సాల్వెన్సీ/బ్యాంకు గ్యారంటీ: రూ.3,00,000/-లు

కావున పాటలో పాల్గొనదలచిన వారు పూర్తి వివరములను కార్యాలయ పనివేళల యందు రెవెన్యూ విభాగము వారిని సంప్రదించగలరు.

సం/- జి.వెంకటరామిరెడ్డి,
కమిషనరు,
ముమ్మిడివరం నగర పంచాయితీ